

అప్పుల బాధ తాళలేక కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రపురం



వల్లు సత్యనారాయణ(ఫైల్)

అప్పుల బాధ తాళలేక మండలంలోని కాపవరానికి చెందిన కౌలురైతు వల్లు సత్యనారాయణ(46) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సత్యనారాయణ ముగ్గురు భూస్వాముల పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. దీని కోసం రూ.5 లక్షల వరకు అప్పులు చేశాడు. వీటిని తీర్చే వీలులేక మనస్థాపానికి గురయ్యాడు. దీంతో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అతని భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

డ్రెయినేజీ లేక అవస్థలు

మురుగునీటిని ఎత్తి పారబోసుకుంటున్న ప్రజలు
విజృంభిస్తున్న దోమలు, కీటకాలు
అధ్వానంగా పాలతోడు అంబేద్కర్ కాలనీ

ప్రజాశక్తి - మండపేట

అధికారులు, పాలకుల అలసత్వంతో మండలంలోని పాలతోడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ అధ్వాన్నంగా తయారైంది. అంగన్‌వాడీ కేంద్రం వీధిలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు చెబుతున్నారు. వాడుకున్న మురుగునీరు వెళ్లే మార్గం లేకపోవడంతో మురుగునీటిని ఎత్తి పారబోసుకుంటున్నామని స్థానికులు చెబుతున్నారు. నిల్వ ఉన్న మురుగునీరు దోమలు, క్రిమికీటకాలకు ఆవాసంగా మారుతున్నాయని వారు అంటున్నారు. రాత్రి సమయాల్లో దోమలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. అంతేకాకుండా దీనికి ఎదురుగా ఉన్న వీధిలో రోడ్డుకిరువైపులా డ్రెయినేజీ నిర్మించినప్పటికీ రోడ్డు పల్లంగా ఉండటంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డు అంతా మునిగిపోతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.దీనిపై ఎంపిడిఒ ఐదం రాజును వివరణ కోరగా గడపగడపకూ కార్యక్రమంలో భాగంగా సమస్యను గుర్తించామని, రూ.20 లక్షలతో కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు.



మురుగునీటిని తోడుకుంటున్న మహిళ

మురుగునీరు ఎత్తి పారబోసుకుంటున్నాం



మా వీధిలో డ్రెయినేజీలు లేకపోవడంతో వాడుకున్న మురుగునీరు కోసం ఇంటి ముంగిటే గోతిని తవ్వుకున్నాం. అది నిండినప్పుడల్లా బకెట్లతో తోడుకుని దూరంగా వెళ్లి పారబోస్తున్నాం. మురుగు గుంతలో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

- డి.వేణమ్మ, స్థానికురాలు, పాలతోడు

డ్రెయినేజీలు నిర్మించాలి



1985 సంవత్సరంలో ఏర్పడిన ఈ కాలనీలో నేటికి డ్రైనేజి నిర్మాణం చేపట్టలేదు.నిల్వ ఉన్న మురుగునీరు దోమలు, క్రిమికీటకాలకు ఆవాసంగా మారుతున్నాయి.

- పి.మరియమ్మ, స్థానికురాలు, పాలతోడు.

చెక్‌డ్యామ్‌ల కోసం కలెక్టర్‌కు ఎంఎల్‌సి ఐవి లేఖ

ప్రజాశక్తి - అమలాపురం

చెక్ డ్యామ్‌లు నిర్మించిన శివారు భూములకు నీరందేలా చూడాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు లేఖ రాశారు. ఉప్పలగుప్తం గ్రామం పేరాయి చెరువు, ఆదిలక్ష్మీపురంలో చిన్న, సన్నకారు రైతులు వరి పొలాలకు నీరందక ప్రతి ఏడూ చాలా ఇబ్బందులు పడుతున్నారని, చేతికొచ్చే పంటను నష్టపోతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి అయినాపురం మెయిన్ కెనాల్ నుంచి పంట పొలాలకు నీరు అందుతుందని, ఈ కెనాల్‌పై చెక్ డాముల నిర్మాణం చేపట్టడం ద్వారా శివారు ప్రాంత పంట పొలాలకు నీరు అందుతుందని, ఈ శాశ్వత పరిష్కారం కోసం కొన్ని ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్నారన్నారని పేర్కొన్నారు. కావున పెద్దూరు కామరాజుపేటవైపు, పెద్దూరు కొత్తచెరువు వైపు, మధురుపేట వద్ద, బడుగుపేట సింగరాయచెరువు, కొత్తకాలువ పైన, పేరాయిచెరువు పంటచేలు వైపు, చెక్ డ్యామ్‌లు నిర్మించాలన్నారు. మునిపల్లి, గాడవిల్లి మధ్యలో చెక్‌డ్యామ్ ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ కాలువ డ్యాముకు మరమ్మతులు, తలుపులు ఏర్పాటు చేయాలని లేఖలో కలెక్టర్ హిమాన్షు శుక్లాను కోరారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి నాగమణి

కౌలు రైతులకు ఈ-క్రాప్‌ను వర్తింపజేయాలి

మండల పరిషత్ సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కౌలు రైతులకూ ఈ-క్రాప్‌ను వర్తింపజేయాలని పలువురు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు మండల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. కె.గంగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి పంపన నాగమణి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన దంగేరు సర్పంచ్ కొప్పిశెట్టి వెంకట రమణ మాట్లాడుతూ ఈక్రాప్ భూ యజమానులకే వర్తిస్తుందన్నారు. పెట్టుబడి పెట్టిన కౌలు రైతులకు దక్కేది ఏమిటి? అని ప్రశ్నించారు. వ్యవసాయాధికారి బి.రవి మాట్లాడుతూ మండలంలో 12,600 ఎకరాల్లో దాళ్వా వరి నాట్లు వేశారన్నారు. నీటి ఎద్దడి నివారనకు వంతుల వారీ విధానాన్ని పాటిస్తున్నామన్నారు. గ్రామాల్లో విఆర్‌ఒలు, వ్యవసాయ సహాయకులు, లస్కర్లతో సంయుక్తంగా కలిసి నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టామన్నారు. పిఎం కిసాన్ పథకం కింద ఫిబ్రవరి 24, 25 తేదీల్లో పెట్టుబడి సాయం ప్రభుత్వ అందజేస్తుందని వివరించారు. హౌసింగ్ డిఇ మల్లికార్జున మాట్లాడుతూ మండలంలో 1,890 మందికి ఇళ్ల పట్టాలు అందించామన్నారు. 1,379 మందికి ఇళ్ల మంజూరు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జయ రామలక్ష్మి, ఎంపిడిఒ ఎం.శ్రీనివాస్, తహశీల్దార్ వైద్యనాథశర్మ, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్‌రావు. జిల్లా వ్యవసాయ మండలి డైరెక్టర్ బత్తుల అప్పారావు మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, నీతిపూడి మధుబాల, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరయ్యారు. మండల సమావేశంలో లక్ష రూపాయల మిగులుతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బడ్జెట్‌లో రూ.62.14 కోట్లు ఆదాయం,రూ.62.13 కోట్లు ఖర్చులు చూపించారు.



తనికీల అనంతరం బయటకు వస్తున్న విజిలెన్స్ అధికారులు

పిహెచ్‌సిల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - మండపేట

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్‌లోని ధవళేశ్వరం, జగ్గంపేట మండలంలో కాత్రావులపల్లి, మండపేట మండలంలో డి. కేశవరం గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వమించారు. రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్‌బి.బాగ్చి, ఎస్‌పి పివి.రవికుమార్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు మూడు బందాలుగా ఏర్పడి ఈ తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద సదుపాయాలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, మౌలిక వసతులు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని ఎస్‌పి రవికుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి పి.ముత్యాలనాయుడు, ఇన్‌స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, తహశీల్దార్ విజయకుమార్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పనిదినాల పెంపునకు కృషి : పీడీ

ప్రజాశక్తి - ఆలమూరు

లేబర్ బడ్జెట్ అచీవెమెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించి పని దినాలు సాధించాలని జిల్లా డ్వామా పీడీ మధుసూదన్ ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి, లేబర్ బడ్జెట్ అచీవ్‌మెంట్‌పై ఎపిడి సత్యనారాయణ, ఎంపిడిఒ జాన్‌లింకన్‌లతో కలసి బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంతవరకు జరిగిన, జరగబోయే పనులపై సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి జాబ్ కార్డ్ కలిగిన వారందరికీ తప్పకుండా ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు ఇచ్చిన పని దినాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కూలీలు అందరకూ పనికి వచ్చేలా అప్రమత్తం చేయాలన్నారు. విధుల్లో చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. సిబ్బంది అడిగిన పలు అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎపిఒ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జి జెఇ కామత్ రామచంద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న పీడీ మధుసూదన్



ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకమండలి సభ్యులు

దేవస్థానాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి ప్రభుత్వం దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. జొన్నాడలో దేవదాయశాఖ ఆధ్వర్యంలో జనార్ధనస్వామి, మల్లేశ్వర స్వామి దేవస్థానాల పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. జనార్థన స్వామి ఆలయానికి చైర్మన్‌గా తాడి రామచంద్రారెడ్డి, మల్లేశ్వరస్వామి ఆలయానికి చైర్మన్‌గా డి.వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు మరో 14 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇఒలు పివివి.సత్యనారాయణ మూర్తి, ఎం.శివరామకృష్ణ, కె.సుబ్రహ్మణ్యం వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కమిటీలను ఎంఎల్‌ఎ చిర్ల అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ తాడి ఆదిత్యరెడ్డి, మాజీ సర్పంచ్ ద్వారంపూడి దొరబాబు, నాయకులు తాడి నాగమోహన్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కామన

10న 'కామన' ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - మండపేట

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఈనెల 10న కామన ప్రభాకరరావు అమలాపురంలోని ప్రెస్ క్లబ్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గ ఇన్ ఛార్జిలు పాల్గొంటారన్నారు. ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. అదేరోజు ఉదయం అమలాపురం ప్రెస్ క్లబ్ వరకూ 'చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీని బలోపేతం చేద్దాం' కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల విసుగెత్తి పోయారని ప్రతిపక్ష పార్టీలు సైతం ప్రజా ఉద్యమాలకు దూరంగా ఉంటున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి జిల్లా వ్యాప్తంగా సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిసి నాయకుడు తేలు సీతారామయ్య, రామచంద్రపురం టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆర్‌డి.ఖాన్, అలమండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో విదేశీ విద్య దూరం

ప్రజాశక్తి - అంబాజీపేట

వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు విదేశీ విద్య దూరమైందని, అర్హులందరికీ విదేవీ విద్యను అందించాలని టిడిపి నాయకులు బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ పి.నాగపద్మలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డివివి.సత్యనారాయణ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 4,923. మందికి విదేశీ విద్యను అందించగా ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం 213 మందికే పరిమితం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు పెదబాబు, ఎంపిటిసి సభ్యులు పి.రాంబాబు, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, నాయకులు ఎ.బలరామమూర్తి, ఆర్.రాము, జి. సత్యనారాయణ, ఎన్.సుబ్బారావు, జి.వీరభద్రం పాల్గొన్నారు.

మామిడికుదురు : బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విదేశీ విద్య చదువుకునే అవకాశం లేకుండా వైసిపి ప్రభుత్వం చేసిందని టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గంటి హరీష్‌మాథూర్ అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి శ్రేణులు విదేశీ విద్య దూరం చేసిన వైసిపి ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంనతరం తహశీల్దార్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విదేశీ విద్య నిలిచిపోవడంతో వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల నాగబాబు, కొమ్మల నందుబాబు,వర్ధినేని వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న మాథూర్, మాజీ మంత్రి సూర్యారావు

ఎంఇఒ ప్రసాదరాజు మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు



మామిడికుదురు మండల విద్యా శాఖాధికారి ప్రసాదరాజు(53) బుధవారం తెల్లవారు జామున మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన గతంలో ముమ్మిడివరం, సఖినేటిపల్లి మండలాల్లో పనిచేశారు. ఆయన మతి పట్ల ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు ప్రసాదరాజు మృతికి సంతాపం తెలిపారు.

'లోకేష్ పాదయాత్రతో వైసిపికి అంతిమయాత్ర'

ప్రజాశక్తి-రాజోలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి అంతిమయాత్ర తప్పదని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ అన్నారు. బుధవారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వానికి త్వరలోనే అంతిమయాత్ర తప్పదన్నారు. లోకేష్ పాదయాత్రకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఆ భయంతోనే అధికారులు, పోలీసులతో పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా లోకేష్ పాదయాత్రను అడ్డుకోలేరన్నారు.

పామర్రు హైస్కూల్‌కు రూ.50 వేల విరాళం

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని పామర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి చిట్టూరి కృష్ణారావు రూ.50 వేల విరాళం అందించారు. పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా ఆవరణలో ఎర్ర కంకర వేసేందుకు ఆయన ఈ మొత్తాన్ని అందించారు. విద్యార్థులు సైకిళ్ల పెట్టుకునేందుకు అసౌకర్యం కలుగకుండా కంకర వేసేందుకు దీన్ని ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా దాతను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రచారవాహనాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జోడో యాత్ర ప్రచార వాహనం ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్ భారత్ జోడో యాత్ర ప్రచార వాహనాన్ని బుధవారం ప్రారంభించారు. 'చేయి చేయి కలుపుదాం-రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం' అనే నినాదంతో ఈ యాత్ర సాగుతుంది. అల్లవరం, ఉప్పలగుప్తం, అమలాపురం రూరల్ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయితాబత్తుల సుభాషిణి, నాయకులు నిమ్మకాయల ప్రసాద్, దామిశెట్టి జయ, జిల్లా ఉపాధ్యక్షుడు సుగ్గు ప్రసాద్, మెహబూబా షకీలా, అడపా మాచరరావు, టి.సుబ్రహ్మణ్యం, ఎస్.చిన్న సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, అయితాబత్తుల కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడిదలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని ఏడిదలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన బుధవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరి, వైసిపి నాయకులు పలివెల సుధాకర్, వల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా మండపేట నుంచి ఏడిద మీదుగా రాజమహేంద్రవరానికి బస్సు వేయాలని స్థానికుడు నాయకులు దృష్టికి తీసుకొచ్చాడు. ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తోట హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఐదం రాజు, పంచాయతీ కార్యదర్శి యు.వీర్రాజు, యానిమేటర్లు పాల్గొన్నారు.


బయోకెమిస్ట్రీ ఎనలైజర్ వినియోగంలోకి వచ్చేనా..?

ప్రజాశక్తి - మండపేట



మండపేట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో బయోకెమిస్ట్రీ ఎనలైజర్ యంత్రం ఎప్పుడు వినియోగంలోకి వస్తుందోనని రోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రోగులు పరీక్షల కోసం ఎక్కువ సేపు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా త్వరితగతిన పరీక్షా ఫలితాలు వచ్చే విధంగా ప్రభుత్వం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఈ యంత్రాలను సమకూర్చింది. ఈ యంత్రం ద్వారా సుమారు 50 రకాల వైద్య పరీక్షలు చేసే వెసులుబాటు ఉంటుంది. సుగర్, సీరం క్రియాటిన్, బిల్రూబిన్, ఎలక్ట్రోలైట్స్, కిడ్నీ, లివర్ ఫంక్షన్ తదితర రక్త పరీక్షలు ఒకేసారి చేయొచ్చు. ఐదు నెలల క్రితం ఈ మిషన్ ఆసుపత్రికి చేరింది. కాని నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. ఈ ఆసుపత్రిలో రక్త పరీక్షలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో దీన్ని త్వరితగతిన వినియోగం తీసుకురావాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

కార్టూ'నిజం'



చిన్నప్పుడు స్కూల్లో కూడా నేనిన్ని మొట్టికాయలు తిన్లేదు సార్..!!!

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - ఆలమూరు

అనుకోని విపత్తుల వల్ల సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు చేయూత అందించి అండగా ఉంటామని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కెఎస్.నారాయణ అన్నారు. ఇటీవల మడికిలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన గళ్లా నాగవరలక్ష్మి, దేవరపూడి సత్యవతి కుటుంబాలకు కలెక్టర్, డిఆర్‌ఒ ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి విజ్ఞప్తి మేరకు దుస్తులు, నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, టెండ్లను బుధవారం అందించారు. వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సర్పంచ్ యు.లక్ష్మీమౌనిక, వైసిపి సీనియర్ నేతలు ఉండ్రాజపు చిన్న, పడమటి రాంబాబు, యు.సుందర్‌విజయ్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, ఎం.శేఖర్, వైసిపి నాయకులు డి.చంటి, ఎ.వీర్రాజు, ఎం.సురేష్, విఆర్‌ఒ సూర్యప్రకాష్, విఆర్‌ఎ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ

బాధిత కుటుంబాలకు జనసేన సాయం

అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ తెలిపారు. బాధితులు గళ్లా నాగవరలక్ష్మి, దేవరపూడి సత్యవతిల కుటుంబాలను ఆయన జెఎస్‌పి నేత కొత్తపల్లి నగేష్‌తో కలిసి పరామర్శించారు. రూ.10వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నేతలు తాళ్ల డేవిడ్, బొక్క ఆదినారాయణ, ఉండ్రాజపు వెంకన్న, పంపన సురేష్, ఉండమట్ల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - కాట్రేనికోన


రిపబ్లిక్ డే నాడు ఢిల్లీలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర శకటం ప్రదర్శనలో గరగ నృత్యం బృందంలో సభ్యునిగా ఉన్న దొంతికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లాడి లోవరాజును బుధవారం పాఠశాల ఆవరణలో సత్కరించారు. లోవరాజు 9వ తరగతి చదువుతూ గరగ నత్యం నేర్చుకొన్నాడు. రిపబ్లిక్ డే రోజున జరిగిన గరగ నత్యం బందంలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వై.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బివి.లక్ష్మణ్, జిడివి నారాయణ, వేణుగోపాల్, గోపాలకృష్ణ, వర్మ తదితరులు విద్యార్థినిని సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, లోవరాజు తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లోవరాజును సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు

సర్వేశ్వర శర్మకు డిఎస్‌సి డిగ్రీ ప్రదానం

ప్రజాశక్తి - అమలాపురం



సైన్సు రచయిత, కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సివి.సర్వేశ్వరశర్మకు అత్యున్నత డిగ్రీ డిఎస్‌సి లభించింది. ఢిల్లీలోని గురుగావ్‌లో గల ఉద్యోగవిహార్ రాజసన సభా మందిరంలో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవంలోకామన్ వెల్త్ ఒకేషనల్ విశ్వవిద్యాలయం ఆయనకు ఈ డిగ్రీని ప్రదానం చేసింది. ఇతర శాస్త్రరంగాల పరిశోధనల్లో భౌతిక శాస్త్రం వినియోగంపై శర్మ రాసిన సిద్ధాంత గ్రంథానికి ఈ డిగ్రీని ప్రదానం చేశారు. దేశం మొత్తంమీద సర్వేశ్వరశర్మకు మాత్రమే ఈ డిగ్రీ దక్కింది. ఈ స్నాతకోత్సవంలో విసి డాక్టర్ రిపురంజన్, ముంబాయికి చెందిన ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త, న్యాయశాస్త్ర నిపుణులు డాక్టర్ వివిఎల్‌ఎన్.శాస్త్రి డిజిటల్ విద్యా విధానంపై ప్రసంగించారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సల్వాటోర్‌మోకియా సర్వేశ్వర శర్మకు ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డును ప్రదానం చేసారు.

నేరాలు ఘోరాలు


కేసు వివరాలు తెలుపుతున్న సిఐ దుర్గాప్రసాద్

మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెంలో 32 ఏళ్ల మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేసిన కేసులో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నిందితుడు నక్కిరెడ్డి అప్పన్న (56)ను అరెస్టు చేసినట్లు సిఐ కె.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం రాత్రి సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వికలాంగ యువతి కుటుంబం అద్దెకు వుంటున్న ఇంట్లోనే పక్కన అద్దెకు ఉంటున్న నిందితుడు అప్పన్న ఈ లైంగిక దాడికి పాల్పడ్డాడని, తమ కుమార్తె అయిదు నెలల గర్భవతి అని న్యాయం చేయాలని బాధితురాలి తల్లి పోలీసులను ఆశ్రయించడంతో, బుధవారం సాయంత్రం వేట్లపాలెం చల్లాయమ్మ పేట శ్మశాన వాటిక చెరువు గట్టు వద్ద నిందితుడు అప్పన్నను అరెస్టుచేసినట్లు సిఐ తెలిపారు. అప్పన్న వివాహం అయ్యి భార్య చనిపోగా, సంతానంలో కుమార్తెకు పెళ్ళి చెయ్యగా, కొడుకు ఎక్కడ పనిచేసుకుంటున్నాడని, భార్య చనిపోవడంతో అప్పన్న ఒక్కడే వేట్లపాలెంలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు రిమాండు నిమిత్తం అప్పన్నను శుక్రవారం ఉదయం కాకినాడ స్పెషల్ మొబైల్ కోర్టుకు తరలిస్తామన్నారు. సమావేశంలో ఎస్ఐ టి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాకీతో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

పక్షులు వేటాడే తుపాకీతో వెళుతున్న ఇద్దరు వ్యక్తులను కొత్తపల్లి పోలీసులు బుధవారం అదుపులో తీసుకున్నారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన సికోలు దుర్గాప్రసాద్, పీతల గణేష్ ద్విచక్ర వాహనంపై పక్షులను వేటాడే తుపాకీతో బీచ్ రోడ్డు మీదుగా వెళుతుండగా వాహనాలు తనిఖీల్లో భాగంగా పోలీసులు ద్విచక్ర వాహనం, తుపాకీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామలింగేశ్వర తెలిపారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం లంకూరులో బుధవారం యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసకుంది. స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. బూలా గౌతమ్ (20) దురాలవాట్లకు బానిసవడంతో తల్లి మందలించింది. దీంతో క్షణికావేశంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకునానడు. పోలీసులకు సమాచారం అందించడంతో పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మతి చెందినట్లు ఎస్ఐ కె.రామారావు బుధవారం తెలిపారు. మతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలంగి గ్రామానికి చెందిన వి.శ్రీనివాసరాజు (45) అనారోగ్య కారణంగా తరచుగా నిద్ర మాత్రలు వినియోగిస్తుంటాడు. మోతాదుకు మించి మాత్రలు మింగిన అతడు తణుకు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మతునికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా గందోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

హజరత్ ఇమామ్ అలీ పుట్టినరోజును పురస్కరించుకొని గందోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. 12వ వార్డులో గల ఆస్తానే అబ్బాసియా పీర్ల పంజా నుంచి గంధాన్ని ముమ్మిడివరం గేట్ పెద్ద మసీదు దగ్గర ఉన్న పీర్ల పంజా వరకు ఊరేగింపుగా తెచ్చారు. అనంతరం ఒడిశా నుంచి వచ్చిన మత గురువు మహ్మద్ హైదర్ అలీ పుట్టినరోజు విశిష్టతను వివరించారు. పంజా అధ్యక్షులు మహ్మద్ నిసార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ మహ్మద్ కర్రారు హుస్సేన్, అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పి.దేవిశ్రీప్రసాద్, కె.లలిత నన్నయ విశ్వవిద్యాలయం తరపున కబడ్డీ, హ్యాండ్‌బాల్ జట్లకు ప్రాతినిథ్యం వహించారు. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ టికెవి.శ్రీనివాసరావు, పీడీ ఎన్.వీరాంజనేయులు బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కళాశాలకు, మండపేట పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు.

వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి వార్డు పరిధిలో సచివాలయ సిబ్బంది వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన పెంచాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం స్థానిక అంకయ్యపేటలోని 18, 19, 20, 21 వార్డులకు సంబంధించిన వార్డు సచివాల యాల్లో వినియోగదారుల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు కల్తీ సరుకులు, కొలతలు, తూకాలు మోసానికి గురైనట్టు భావిస్తే జిల్లా వినియోగ దారుల కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. ఈ సదస్సులో సచివాలయాల కార్యదర్శులు ఐ.బాలాజీ,వై భావనాదీప్తి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం భాస్కర్ రావు, సభ్యులు వేదుల శ్యామల ,కేవీవి లక్ష్మి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో డాగ్‌స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వే జంక్షన్లో గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్య కలాపాల నివారణకు గాను బుధవారం రైల్వే ఉన్నత అధికారులు, డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. రైల్వే డిసి కుమార్ విశ్వజిత్, రైల్వే ఎస్పి విశాల్ గున్నీల ఉత్తర్వుల మేరకు రాజమండ్రి డిఎస్పి విఎస్ నాగేశ్వరరావు ఆదేశాలతో కాకినాడ ఇన్స్పెక్టర్ డి.రామారావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలను సుమారు గంటకు పైబడి నిర్వహించారు. స్టేషన్లోని 1, 2, 3 ప్లాట్‌ఫారాలతో పాటు పార్శిల్ కార్యాలయం, వాహనాలు పార్కింగ్ ప్రాంతంలోనూ, అన్ని స్టేషన్ పరిసరాల్లోనూ, రైళ్లలో ప్రయాణికుల వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో ఈ తనిఖీలను కొనసాగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల కేంద్రంగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు వస్తున్న సమాచారంపై రైల్వే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఈ తనిఖీల్లో అన్ని కోణాల్లోనూ పరిశీలనలు జరుపుతున్నట్టు చెప్పారు. కాగా ప్రయాణికులు ఎవరికైనా ఎవరి మీద అయినా అనుమానాలు వ్యక్తం అయితే స్థానిక స్టేషన్ మాస్టర్‌కు గాని, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులకు కానీ సమాచారం అందించాలని, అలా సమాచారం అందించిన ప్రయాణికుల వివరాలు ఆయన చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతివారు భాగస్వాములై తమకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ తనిఖీల్లో స్టేషన్ మేనేజర్ రమేష్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ బి ఎల్వి రాజు, పార్సిల్ కార్యాలయాధికారి ఎంఎస్ ఆర్ మూర్తి, కాకినాడ బీడీ టీం ఇన్చార్జ్ ఏబివిఎస్ఎన్ వర్మ, హెచ్‌సి విఎస్‌వి రామకృష్ణ, పిసి శ్రీనివాస్, డాగ్ ఇన్చార్జ్ అర్జున్, స్థానిక స్టేషన్ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు చేస్తున్న డాగ్ స్క్వాడ్

ప్రశ్నించే తత్వంతో చైతన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవటం ద్వారా మానసిక చైతన్యం పెంపొందు తుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జె.సంతోషి అన్నారు. యువ చైతన్య సేవాసమితి, నెహ్రూ యువ కేంద్రం,జిల్లా క్రీడా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సాగర్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన యువజన శిక్షణా తరగతులు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. వైసిఎస్ ఎస్ అధ్యక్షులు నల్లా లీలా వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకుని తమకు తెలియని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం డివైఓ అమృతేశ్వర్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల ద్వారా నేర్చుకున్న అంశాలపై నిరంతర ఆచరణాత్మకత ఉండాలన్నారు. వైపిడి పోకల మణిమాల మాట్లాడుతూ మూడవ రోజు స్థానిక ప్రభుత్వా సుపత్రిలో స్టాఫ్ నర్సుల ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సా విధా నంపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సభలో కళాశాల కరస్పాండెంట్ పి శ్రీదేవి, కార్యదర్శి రాధా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా మాజీ ఎంఎల్ఎ దాట్ల పుట్టిన రోజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం తాళ్ళరేవు మండలం ఇంజరం శివాలయంలో కవల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 18 రకాల పండ్ల రసాల తో అభిషేకాలు నిర్వహించారు. . ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు దాట్ల సుబ్బరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపూడి వెంకటరమణ, వేగేశ్న భాస్కర రాజు, వుంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, ఆకెళ్ళ నాగేశ్వరరావు, కాట్రు వీరేశ్వరరావు, రేలంగి శ్రీకాంత్, భైరవమూర్తి, అప్పారావు, నాని, అంజి, మహేంద్ర, శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'అఖిల్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ


ప్రసన్నను అభినందిస్తున్న సూర్యనారాయణ

స్థానిక భానుగుడి శాంతినగర్ అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థి కర్రి శివప్రసన్న రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించాడు. ఇటీవల కడపలో జరిగిన స్వాప్ హాకీ రాష్ట్రస్థాయి పోటీలలో కాకినాడ జిల్లాకు సంబంధించిన టీం ప్రథమ స్థానం సాధించిందని, ఆ టీంలో తమ కళాశాల విద్యార్థి పాలుపంచుకోవడం గర్వంగా ఉందని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎ.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివప్రసన్నను సూర్య నారాయణ అభినందించారు.

అరటి నారతో అధికాదాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మహిళలు శిక్షణ తీసుకుని అరటినారతో అధికాదాయం పొందాలని తిరుమాలి గ్రామ సర్పంచ్ సూతి వీర కష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. తిరుమాలిలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మహిళలకు ఇస్తున్న వివిధ వస్తువుల తయారీపై శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. నాబార్డ్ డీడీఎం డాక్టర్ వైఎస్ నాయుడు మాట్లాడుతూ అరటి నారతో వివిధ ఉత్పత్తులు తయారీపై మహిళలకు 15 రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అరటి ఉత్పత్తులతో కేకు, అరటి చిప్స్, అరటి పౌడర్ తయారీ, అరటి నారతో అల్లికలపై శిక్షణ ఇస్తారన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు పసల నాగేశ్వరరావు, క్రియేటివ్ సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ డిపిఎం పద్మావతి, ఎపిఎం సత్య ప్రసాద్, ట్రైనర్స్ మూర్తి, మంగతాయారు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-గండేపల్లి

మురారిలో జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను జడ్‌పి సీఈవో ఎన్ వివి సత్యనారాయణ పరిశీ లించారు. మురారిలో సుమారు 299 మంజూరు అయ్యాయని వాటిలో 105 పూర్తిగా అయ్యాయని మరో 102 గృహాల నిర్మాణం చేపట్టవలసి ఉంద న్నారు. మండలం ఉన్న లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణా లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిపి చలగల దొరబాబు గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఎంపిడిఒ రామన్, పంచాయతీ కార్యదర్శి పోతుల శిరీష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎం అసభ్య ప్రవర్తన

-బాధితురాలి బంధువుల దేహశుద్ధి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

యానిమేటర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఎపిఎంకు యానిమేటర్ బంధువులు దేహశుద్ధి చేశారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. మండలంలో పొన్నాడ పంచాయతీ సీలంవారి పాలేనికి చెందిన యానిమేటర్ పట్ల ఎపిఎం మంగళవారం సాయంత్రం అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు బుధవారం కొత్తపల్లి డ్వాక్రా సంఘ కార్యాలయం వద్దకు వచ్చిన ఎపిఎంను పట్టుకుని చితకొట్టారు. అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. దీంతో ఎపిఎం అక్కడ నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. మహిళ సెల్ ఫోన్‌కి అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడం, ఆఫీస్‌కి వస్తే సంతకాలు నేను పెడతాను, నువ్వు బాగున్నావు అని చెయ్యి పట్టుకోవడం వంటి చర్యలకు పాల్పడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎరువుల విక్రయంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం వ్యవసాయ సంచాలకులు ఎన్.దివ్య కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, నకిలీ, నాణ్యతలేని ఎరువులు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాళ్వా సాగుకు అవసరమైన ఎరువులు దుకాణదారులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వవలసిన బాధ్యత దుకాణదా రులపై ఉందన్నారు. ఆయనవెంట మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఉన్నారు.

రామాయంలో ఎంఎల్ఎ పొన్నాడ పూజలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో కుడుపూడి శివన్నారాయణ పునర్నిర్మిస్తున్న కోదండ రామాలయం పూజల్లో ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త కుడు పూడి శివన్నారాయణ విలేకరులతో మాట్లా డారు. గురువారం ఉదయం 8: 51 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. అనం తరం జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాయి కుటుంబానికి జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఇటీవల మృతిచెందిన ఉప్పల పాటి సాయి కుటుంబాన్ని, ఆయన సోదరుడు ఉప్పలపాటి రాంబాబును, ఉప్పలపాటి గోపాల కృష్ణను మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిసెట్టి భద్రం, తాళ్లూరు సీనియర్ నాయ కులు పాలచర్ల సత్యనారాయణలు పరామ ర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆచూకీ తెలపండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం


బంటుపల్లి దుర్గ

మండలంలోని యర్రవరం గ్రామానికి చెందిన బంటుపల్లి దుర్గ గత నెల 23వ తేదీన తన భార్యను తీసుకొస్తానని కిర్లంపూడి మండలం బూరుగుపూడి వెళ్లి కనిపించకుండా పోయాడని అతను ఆచూకీ తెలిస్తే వెంటనే తెలపాలని ఏలేశ్వరం ఎస్ఐ జి.సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో యర్రవరానికి చెందిన బంటుపల్లి దుర్గ (26)కనిపించకుండా పోయాడని అతని భార్య ఫిర్యాదు చేసిందని తెలిపారు. దుర్గ 5 అడుగుల 5 అంగుళాలు ఉండి చామనచాయిలో ఉంటాడన్నారు. వివరాలు తెలిసినవారు ఏలేశ్వరం ఎస్ఐ 9440904835, ప్రత్తిపాడు సీఐ 9440796530 నంబర్లకు తెలియచేయాలని ఆయన కోరారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పాత్రుల పేటలో నిర్వహిస్తున్న పేకాట నిర్వహిస్తున్నారని సమాచా రంతో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుండి రూ.6,750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ దుర్గ ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

'మలబార్' స్కాలర్‌షిప్‌నకు 46 మంది ఎంపిక

ప్రజాశక్తి - మండపేట

బాలిక విద్యను ప్రోత్సహించడానికి మలబార్ గోల్డ్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌నకు స్థానిక శ్రీ వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 46 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అధ్యాపకులు సువర్ణకుమార్ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలను మలబార్ గోల్డ్ స్కాలర్‌గా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ ప్రతినిధులకు అధ్యాపకులు గంగాధర్, ఇవి.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.


స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

ధర్మకర్తల మండలిలో స్థానం పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రంలో దేవాదాయ శాఖలో ధర్మ కర్తలుగా ప్రతిబోర్డులో నాయి బ్రాహ్మణులను నియమించేందుకు గవర్నర్ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయడం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సుందరిపల్లి గోపాలకృష్ణ పిలుపు మేరకు మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బుజ్జి, ఎపిపి నామాల శ్రీను ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. బిసి వర్గానికి అవకాశం ఇవ్వడం హర్షణీయమన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజం

ప్రజాశక్తి - ఆలమూరు

అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజ స్థాపన సాధ్యమని ఎస్ఇబి సిఐ కె.శ్రీధర్, ఎస్ఐ రాంబాబు, డిటి జానకిరాఘవ అన్నారు. మత్తు పదార్థాల నివారణపై మండల రెవెన్యూ కార్యాలయం వద్ద గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అలాగే సారా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రమాయమ్మ, విఆర్ఒ కుమార్, ఎక్సైజ్ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.